239) నాట

ప॥ దానవారితోడిపగ ధరించరాదు మీకు । కానుకలిచ్చి శరణని కప్పము లియ్యరో ॥

చ॥ భ్రమసి వార్ధిబడ్డాను పాతాళము దూరినాను । సమయింపక మానడు శత్రులార ।
రమణ భూమిచొచ్చిన బ్రహ్మచే వరముగొన్న । తమి జంపక మానడు దైతేయుల ॥

చ॥ రాసిమిన్నులో దాగిన రాచమూకలలోనున్న । కోసివేసి దల లరికుమతులాల ।
ఆస ద్రికూటమెక్కినా ఆచక్రవాళమంటినా । తోసి సాధించకపోడు దుర్మతులాల ॥

చ॥ సతుల మాటుననున్నా సరి నెందెందు వోయినా । రతి మెట్టక మానడు రాకాసులాల ।
యితడు శ్రీవేంకటేశు డెదురులేదితనికి । గతియని మొక్కరో వోకపటులాల ॥